తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
31 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

# భగవద్గీతనే మన జీవిత మార్గదర్శి

## వ్యక్తిత్వ వికాసానికి భగవద్గీత పఠనం దోహదం : రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ









**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 30 (జనం సాక్షి):** వ్యక్తిత్వ వికాసానికి భగవద్గీత పఠనం ఎంతో దోహదం చేస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామంలోని సప్తపర్ణి ఫౌండేషన్ ప్రాంగణంలో గురువారం ఆయన పాల్గొని, శ్రీవేద భారతి భగవద్గీత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రెయిలీ లిపిలో రూపొందించిన భగవద్గీత మరియు హనుమాన్ చాలీసా పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గోశాలను సందర్శించి పూజలు చేశారు. స్పటిక లింగానికి ప్రత్యేక పూజలు చేసి ప్రసంగించిన ఆయన వేదాలు, పురాణాలు అంతరించి పోకుండా భవిష్యత్ తరాలకు, ముఖ్యంగా అంధ విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు రూపొందించడం అభినందనీయమని అన్నారు. హనుమాన్ చాలీసా పఠనంతో వ్యక్తిలో ధైర్యం, సంకల్పబలం పెరుగుతాయని తెలిపారు. ప్రకృతిని కాపాడేందుకు చెట్లను నాటడం, గో సంరక్షణకు కృషి చేయడం వంటి కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్తులో ఫౌండేషన్ మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీవేద భారతి సంస్థాపక అధ్యక్షులు డా. రేమేళ్ల అవధానులు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ అకాంక్ష యాదవ్, ఆనంద్, సాయిబాబా, సూర్యనారాయణ, కృష్ణారావు, ఆర్టీవో శేఖర్‌రెడ్డి, ఏసీబీ మధుసూదన్‌రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొండమల్లేపల్లి పెట్రోల్ బంకులపై ఎఎస్పి మౌనిక ఆకస్మిక తనిఖీలు

### పెట్రోల్ బంకుల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 30 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పరిదిలోని పెట్రోల్ బంకులపై దేవరకొండ ఎఎస్పి మౌనిక గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గత రెండు మూడు రోజుల క్రితం పెట్రోల్ బంకులపై అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మిగతా 2లో

## మర్రిగూడ లో రెచ్చిపోతున్న మట్టి మాఫియా..


2



## కమ్యూనిస్టులు శతాబ్దంగా త్యాగాలు చేస్తున్నారు

○రాష్ట్రాన్ని అనాధగా మార్చేందుకు బిజెపి కుట్రలు చేస్తుంది ○ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బిజెపి ఆటలు సాగవు
○సూర్యపేట జిల్లా సిపిఐ విస్తృత కౌన్సిల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**హుజూర్ నగర్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య లౌకిక విలువల కోసం శతాబ్ద కాలంగా కమ్యూనిస్టులు త్యాగాలు చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. గురువారం సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌లో సిపిఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్ 26వ తారీఖున భారీ బహిరంగ సభను 5 లక్షల మందితో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వదేశీ సంస్థానాలకు విముక్తి కలిగించడంలో మిగతా 2లో

## అగమ్య గోచరంగా చిరు వ్యాపారుల బతుకులు

### చిరు వ్యాపారుల ఆకలి తీర్చేది ఎవరు?



**మధిర, అక్టోబర్ 30 (జనంసాక్షి):** కరోనా సమయంలో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిని కోలుకుంటున్న సమయంలో మెయిన్ రోడ్డుపై బడ్డీ కొట్లు తీసివేయడంతో బడ్డీ కొట్ల యజమానుల నెత్తిపై పిడుగు పడ్డట్లయ్యింది.నాడు బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా చిరు వ్యాపారుల బడ్డీ కొట్లు తొలగించి వాటిని పెట్టుకోవటానికి మున్సిపల్ కార్యాలయం స్థలంలో మార్కింగ్ చేసి సుమారు 60 ప్లాట్లుగా విభజించి బడ్డీ కొట్లకు అనుమతించారు. మెయిన్ రోడ్డు నానుకొని స్థలంలో ఉన్నా కూడా సరియైన విధానం లేక అస్తవ్యస్తమైన చిన్న బాటలతో ఉండటంతో కస్టమర్లను ఆకర్షించలేక చాలామంది బడ్డి కొట్టు యజమానులు చేతులెత్తేసి తమ బడ్డీ కొట్లనుమూసివేశారు.అంతేకాక ఈ ప్రాంతాలు చెట్టు చేమ పెరిగి విషపురుగులకు ఆవాసంగా ఉండటంతో కొంత మంది అటుగా రావడానికి భయపడుతున్నారు. కొంతమంది మాత్రమే బడ్డీ కోట్లు తీసి అరకొర వ్యాపారంతోకాలంవెళ్లబుచ్చుతున్నారు.మధిర మెయిన్ రోడ్ లో మూడు పూవులు ఆరు కాయలుగా ఉన్న చిరు వ్యాపారాల జీవితాలు బడ్డీల తొలగింపుతో తలకిందులై దెబ్బ తినడంతో కొంతమంది మధిర వదిలిపెట్టి వేరే ప్రాంతాలకు వలస పోయి వ్యాపారం చేసుకుంటున్నారు. కొంతమంది వ్యాపారులు బడ్డీ కోట్లు మూసివేసి మరల మెయిన్ రోడ్ లో చిన్న తోపుడు బండ్ల తో వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు.

# కమ్యూనిస్టులు శతాబ్దంగా త్యాగాలు చేస్తున్నారు

కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. దేశ చరిత్రలోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎన్నో మార్పులకు కారణమైందన్నారు. ఆనాటి కమ్యూనిస్టు నాయకులు రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి, మగ్దూ మొయినుద్దీన్ లాంటి అనేకమంది కమ్యూనిస్టు యోధులు ప్రజలను విముక్తుల్ని చేయడంలో క్రియాశీలక పాత్ర వహించారు అన్నారు.వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతానికి కాస్త ఆలస్యంగా స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు.అధికారం లేకున్నా కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు త్యాగాలు బలిదానాల వలన 100 సంవత్సరాలు ప్రజల గుండెల్లో ఉన్నారు. ఆర్భాటాల కోసం 100 వసంతాల బహిరంగ సభ నిర్వహించడం లేదని,గత త్యాగాల చరిత్రను ప్రజల ముందు ఉంచేందుకే సభ నిర్వహిస్తున్నామన్నారు.బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన దేశంలో మతోన్మాదం పెరుగుతుందని అన్ని రంగాలలో మత ప్రాధాన్యత ఉంటుందని దేశాన్ని మత రాజ్యం గా మార్చేందుకు బిజెపి కుయుక్తులు పన్నుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సామ్యవాద లౌకిక భావాలను పెంపొందించేందుకు సామాజిక మార్పు తెచ్చేందుకు కమ్యూనిస్టులు కృషి చేస్తారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడానికి గత ప్రభుత్వాలు చేసిన అప్పులు ఒక కారణమైతే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అనాథగా చేసేందుకు కుట్రలు పండుతుందని ఆరోపించారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో వారి ఆటలు సాగవని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పూర్తి మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.
తుఫాన్ తో అపార నష్టం

**-ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలి**

**-సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

తుఫాన్ తో రాష్ట్రంలో పత్తి వరి తదితర పంటలకు అపార నష్టం జరిగిందని, రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. రాష్ట్రంలో వరి పత్తి లాంటి వ్యవసాయ ఉత్పత్తులను ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేసి, రైతులను ఆదుకోవాలని కోరారు.కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపకుండా నష్టపోయిన రైతులందరికీ వెంటనే సహాయం అందించాలని డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేస్తుంది ముమ్మాటికి బీజేపీ నేనని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించినట్లు ఆమోదించి, గవర్నర్ ఆమోదించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రధాని వీపీ సింగ్ మండల్ కమిషన్ను అమల్లోకి తెచ్చినప్పుడు కూడా బీసీ ప్రజలను పక్కదారి పట్టించింది మోసం చేసింది బిజెపి పార్టీనే అని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు నోటితో మద్దతు పలికి, నొసటితో విమర్శించినట్లు ఉంది బిజెపి పార్టీ విధానం అన్నారు. బీసీల ప్రథమ శత్రువు బిజెపి ప్రభుత్వం పార్టీ నేనని తెలంగాణ ప్రజలు గ్రహించారన్నారు. సిపిఐ పార్టీ 100 వసంతాల బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్,గన్న చంద్రశేఖర్ ప్రసంగించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వాగత ఉపన్యాసం సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, అమరవీరులకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరం మల్లేశ్వరి, ధూళిపాల ధనుంజయ నాయుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉస్తేల నారాయణరెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, సాయిబ్ అలీ, మేకల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి,పోకల వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మర్రిగూడ లో రెచ్చిపోతున్న మట్టి మాఫియా..

- కొంతమంది అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే అక్రమ రవాణా
- కాసుల కనకవర్షం కురిపిస్తున్న మట్టి వ్యాపారం
- శివన్నగూడ రిజర్వాయర్ నుండి రాత్రి పగలు తేడా లేకుండా మట్టి దొంగతనం
- మర్రిగూడ టు చండూర్, నాంపల్లి వరకు సరఫరా
- ఆర్డర్ క్యాన్సిల్ అయితే రోడ్లపైనే మట్టి వదిలేస్తున్న మాఫియా

**మర్రిగూడ, అక్టోబర్ 30(జనంసాక్షి)**
మర్రిగూడ మండలం లో మట్టి మాఫియా కాసులు కురిపిస్తోంది. అధికారం మాటున అక్రమ రవాణా జరుగుతోంది. అయినా మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొంతమంది అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే అక్రమ రవాణా జరుగుతుందని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.
అనుమతులు లేకుండా శివన్నగూడ రిజర్వాయర్ కాలువల నుండి విచ్చలవిడిగా దొంగతనంగా మట్టిని తరలిస్తున్న వైనం .రోజు టిప్పర్లతో మట్టి మాఫియా కాసులు కురిపిస్తోంది. అధికారం మాటున అక్రమ రవాణా జరుగుతోంది. అయినా మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీస్ యంత్రాంగం కళ్లెదుటే పెద్దసంఖ్యలో వాహనాల్లో మట్టి అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అధికార పార్టీకి చెందిన కొంతమం ది కీలక నాయకులు మట్టిదందాను చేస్తున్నారు. శివన్న గూడెం రిజర్వాయర్ పరిసర ప్రాంతాల నుండి ప్రతిరోజూ 50నుండి 100 టిప్పర్ల పైనే విక్రయాలు జరుపుతున్నారు. ఎటుచూసినా సుమారు 30 కిలోమీటర్ల మేర ఈ మట్టిమాఫియా అక్రమ రవాణా జరుగుతోంది. ఏ పోలీసు అధికారి కానీ, మైనింగ్ అధికారులు కానీ కన్నెత్తి చూడటంలేదు. బడా రాజకీయ నేతల కనుసన్నల్లోనే ప్రతి రోజూ 100 ట్రిప్పుల మట్టి విక్రయాలు సాగుతోంది. మర్రిగూడ, చండూర్,నాంపల్లి రోడ్డు నిర్మించిన, ఎక్కడ వెంచర్లు వేసినా, రైస్‌మిల్లులు నిర్మించినా శివన్నగూడ రిజర్వాయర్ పరిసర ప్రాంతాల నుండి మాత్రమే మట్టి రవాణాచేస్తుండడం గమనార్హం.

## నిరుపేదలను గుర్తించడమే కె.ఆర్.జి ఆర్ ఆర్మీ ఫౌండేషన్ లక్ష్యం

**-కూలిపోయిన ఇంటిని చూసి చలించి 10,000 ఆర్థిక సహాయం**

**-కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమాని లింగోజు కిరణ్ కుమార్**

**సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 30. (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని నేతికర్ శ్రీనివాస్ ఇల్లు గత రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు కూలిపోవడంతో క్యూ న్యూస్ వెబ్ న్యూస్ లో వచ్చిన వర్షానికి కూలిన పేద ఇల్లు నిరాశ్రయులైన కుటుంబం అనే కథనాన్ని చూసి వెంటనే కె. ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమాని లింగోజు కిరణ్ కుమార్ విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడలో నడవడమే ఆయన ధైర్యమని, ఏలాంటి ఇబ్బందులు ఉన్నా మా సహాయ సహకారాలు ఎల్లవేళలా నిరుపేదలకు ఉంటాయన్నారు.నిరుపేదలను గుర్తించి వారికి మనోధైర్యం ఇవ్వడమే మా యొక్క కే.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ సిద్ధాంతమని తెలిపారు.క్యూ న్యూస్,శనార్తి తెలంగాణ దినపత్రిక ఇలాంటి కథనాలు మరిన్ని వెలుగులోకి తీసుకొచ్చి నిరుపేదలకు ఆసరాగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### అగమ్య గోచరంగా చిరు వ్యాపారుల

# బతుకులు

ఈ కొట్లపై వృద్ధుల జీవనోపాధి అగమ్యగోచరంగా మారింది. ఎన్నికల తర్వాత మధిరకు మహర్దశ వస్తుందన్న సంతోషంతో చిరు వ్యాపారులు ఉన్నారు. మల్లు బట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం కావడంతో చిరు వ్యాపారంలో ఆశలు నెలకొన్నాయి. చిరు వ్యాపారుల కోసం వ్యాపారం సాగే విధంగా బడ్డీ కొట్ల కోసం స్థలాలు కేటాయించి వారి వ్యాపారాలు యదేచ్ఛగా మరియు వారి జీవన విధానానికి అనుకూలంగా ఉండేటట్లు ఏర్పాటు చేస్తే చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపినట్లు అవుతుంది.లేకపోతే చాలామంది చిరు వ్యాపారులు వారి వ్యాపారం కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సరిగా వ్యాపారం లేకపోతే వారి జీవితాల్లో చీకట్లు నెలకొనే ప్రమాదం ఉంది.అంతేకాక కొంతమంది చిరు వ్యాపారులు వేరే ప్రాంతాలకు వలస వెళ్లే అవకాశం ఉంది.ఇప్పటికైనా వీరి జీవితాల్లో వెలుగులు నింపటానికి తగు ప్రణాళికలు సిద్ధం చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

## కొండమల్లేపల్లి పెట్రోల్ బంకులపై ఎఎస్పి మౌనిక ఆకస్మిక తనిఖీలు

**పెట్రోల్ బంకుల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు**

ఆదేశానుసారం మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల పరిధిలో ఉన్న ఎనిమిది పెట్రోల్ బంకుల రికార్డులు, పెట్రోల్, డీజిల్ నాణ్యత, ఇంధన కొలతలు సరిగా ఉన్నాయా లేదా అని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రెండు పెట్రోల్ బంకుల నిర్వాహకులు ఎటువంటి అనుమతి పొందిన లైసెన్సులు అందుబాటులో ఉంచకుండా పనిచేయని అగ్నిమాపక యంత్రాలు ఉంచుకుని నిర్లక్ష్యంగా నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్ బంకుల కార్యకలాపాలు నిర్వహిస్తున్నందుకు తాత్కాలికంగా ఆ రెండు బంకులను పూర్తిగా నిలిపివేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ పెట్రోల్ బంకు నిర్వాహకులు తూనికలు కొలతల అధికారులు సూచించిన విధంగా ప్రతిరోజు ప్రామాణిక కార్యాచరణ విధానాలు పాటించాలని ఆదేశించారు. పెట్రోల్ బంకులకు సంబంధించిన లైసెన్సులు, అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు 24 గంటలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి పెట్రోల్ బంకులో అగ్నిమాపక యంత్రాలు పనిచేసే స్థితిలో అందుబాటులో ఉంచాలని, పెట్రోల్ బంకులలో పనిచేసే సిబ్బందికి అగ్నిమాపక యంత్రాలు ఉపయోగించడంలో శిక్షణ పొంది ఉండాలని ఆదేశించారు. కొన్ని బంకులలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడాన్ని గమనించి వెంటనే సిసి కెమెరాలు పనిచేయాలని సూచించారు. పెట్రోల్ బంకుల నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారివెంట స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం..

**దేవరకొండ, అక్టోబర్ 30(జనంసాక్షి)**
మొంథా తుఫాన్ కారణంగా వర్షాలు ఎక్కువ ఉన్న నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సూచించారు. గురువారం పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో అన్ని మండల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. సమస్య ఉన్న చోట్ల శాశ్వత పరిష్కారాలు చూపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.సిబ్బంది కార్మికులు 24%ఇ%7 అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు డివిజన్ అధికారులు హాజరయ్యారు.



# నష్టపోయిన రైతులకు 25 వేల నష్ట పరిహారం చెల్లించాలి

### - తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు

**మునగాల, అక్టోబర్ 30(జనంసాక్షి):** మునగాల మండల కేంద్రంలో నిన్న మొన్న కురిసిన మొంథా తుఫాను వల్ల నష్టపోయిన వరి పొలాలను తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావులు కలిసి మునగాల మండలంలో అన్ని గ్రామాల్లో వరి, పత్తి పంటలు చేతికొచ్చే దశలో మొత్తం పూర్తిగా దెబ్బతిన్న సందర్భంగా గురువారం పరిశీలన చేసి, ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న, రైతు సంఘం నాయకులు దేవరం శ్రీనివాసరెడ్డి, గడ్డం వెంకన్న, కోదాటి శంకర్, ఉప్పుల సీతారెడ్డి, గడ్డం ఉపేందర్, వీరబోయిన వెంకన్న, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



### పంట నష్టపోయిన పొలాలను పరిశీలించిన

# ఓబిసి డిపార్ట్ మెంట్ చైర్మన్ శెట్టి రామచందర్ రావు

**మేళ్లచెరువు మండలం( జనం సాక్షి)** గత రెండ్రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురిన మోంథా తుఫాన్ కారణంగా మేళ్లచెరువు మండలం లోని గ్రామాలలో వరి,పత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి.రైతులకు తీరని నష్టం జరిగిందని,దెబ్బ తిన్న పంటలను పరిశీలించాలని రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా ఓబిసి డిపార్ట్ మెంట్ చైర్మన్ శెట్టి రామచందర్ రావు క్షేత్ర స్థాయిలో పర్యటించి దెబ్బ తిన్న పొలాలను పరిశీలించారు.నేల కొరిగిన పంటలను చూసి రైతులలో ధైర్యాన్ని నింపారు.మేళ్లచెరువు గ్రామానికి చెందిన రైతులు శింగతల కొండారెడ్డి,పోశం అచ్చిరెడ్డి,కర్నాటి సైదిరెడ్డి,బుస్సా నర్సింహారావు,పోశం వీరారెడ్డి,భీమా రామకృష్ణయ్యల పంట పొలాలను వారితో కల్సి పరిశీలించడం జరిగింది.ఆరుగాలం శ్రమించి చేతికొచ్చిన పంట ఆగమయిందని,మంత్రి ఉత్తమ్ రైతుల పక్షాన తెలియపరిచి, తమకు న్యాయం జరిగేలా చూడాలని రైతులు రామచందర్ రావును కోరారు.నష్టపోయిన పంట,రైతుల వివరాలను సేకరించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేస్తానని,న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా రామచందర్ రావు రైతులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## తుఫాన్ కు నీట మునిగిన పంట పొలాలకు నష్ట పరిహారం ఇవ్వాలి

### - రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు

మునగాల, అక్టోబర్ 30(జనంసాక్షి): మొంథా తుఫాన్ ప్రభావానికి నీట మునిగిన పంట పొలాలకు, పత్తి చేలకు నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలను రైతు సంఘం ఆధ్వర్యంలో వరి పంట, పత్తి చేలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, మొంథా తుఫాను మండలంలో ఎడ తేరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి వివిధ గ్రామాలలో వరి పంట పొలాలు నీట మునిగి పోయాయని, రైతు కంట కన్నీరే మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎకరానికి 20నుంచి 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టినారని, దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకుంటే రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి నీట మునిగిన వరి, పత్తి చేలకు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా, రైతు సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, వీరబోయిన ఎంకన్న, మండవ వెంకటాద్రి, షేక్ ఖాజాబీ, వెంపటి బ్రహ్మం, ధర్మరాజు, బాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**మునగాల అక్టోబర్ 30(జనంసాక్షి):** ఇటివల అనారోగ్యంతో మరణించిన జిల్లేపల్లి నరసయ్య (నెహ్రూ) వారి దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య సహకారంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆనవాయితీలో భాగంగా గురువారం ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిశెట్టి రాంబాయమ్మ, వట్టావుల సైదులు, జిల్లేపల్లి శ్రీనివాస్, జిల్లేపల్లి సుమన్, మాజీ వార్డ్ మెంబర్ మచ్చ మంగతాయారు, మచ్చ కుటుంబరావు, జిల్లేపల్లి సుభద్ర, కోట సునీత, రాగిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ



**మునగాల, అక్టోబర్ 30(జనంసాక్షి):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నేడు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నుండి ఫ్లై ఓవర్ దగ్గర వరకు ఉదయం ఏడు గంటలకు ర్యాలీ నిర్వహించనున్నట్టు మునగాల సబ్ ఇన్స్పెక్టర్ బి. ప్రవీణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ అనంతరం మునగాల ఫ్లై ఓవర్ దగ్గర రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే మండలంలోని అన్ని పార్టీల నాయకులు, యూత్, ప్రజలు ఎక్కువసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### చెట్లను నరికి వేసిన వారిపై

## జరిమాన విధించిన అటవీ శాఖ

**భువనగిరి,రూరల్ అక్టోబర్ 30(జనం సాక్షి)** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ శివారులోని శ్రీ త్రిలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో చెట్లను నరికివేసిన దేవాలయ కమిటీ సభ్యులపై ఇటీవల చర్యలు తీసుకోవాలని తాజ్ పూర్ గ్రామస్తులు జిల్లా అటవీ శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. గురువారం రోజున ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ జరిమానా రూ.12,160 రూపాయలు దేవాలయ కమిటీ పై విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అటవీశాఖ తెలపకుండా ఎవరైనా చెట్లను నరికి వేసినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఐకేపీ సెంటర్లను 2004లో తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 1వ వార్డు కుడకుడలో శ్రీగౌతమి ఫార్మర్ మార్కెటింగ్ మ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టుకొని,తేమ శాతం లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఐకెపి సెంటర్లలో ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు.దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కోతి గోపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, తన్వీర్ హుస్సేన్, ఏవో ధరావతు వెంకటేశ్వర్లు, ఏఈఓ శైలజ, వేములకొండ లక్ష్మయ్య, సైదులు, వల్లాల రాజు, పిండిగ వెంకయ్య, వేములకొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్య అవసర సరుకులు అందజేత..

**నేరేడుచర్ల(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేరేడుచర్ల పట్టణ ఆర్యవైశ్య మహిళా విభాగ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల పట్టణ మహిళా విభాగ్ అధ్యక్షురాలు కంది బండ వాసంతి హరి ప్రసాద్ ల కుమార్తె రాచర్ల కావ్య సతీష్ కావ్య పుట్టినరోజు సందర్భంగా ఒక నిరుపేదకి 1500 రూపాయల నిత్యవసరాలు అందచేశారు.నేరేడుచర్ల పట్టణ మహిళా విభాగ సెక్రెటరీ పోలిశెట్టి అశోక్ సరస్వతి ల కుమార్తె శృతి లోకేష్ పెళ్లి సందర్భంగా ఇద్దరికీ 3000 రూపాయల నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి,సెక్రెటరీ పోలిశెట్టి సరస్వతి,డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ గేల్లి మహాలక్ష్మి, మాజీ వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, పోలిశెట్టి అశోక్, ఊటుకూరు నటరాజ్, గజ్జల కోటేశ్వరరావు,చందా కిషన్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణి జ్యోతి,గుండా నాగలక్ష్మి, చంద మాధవి, నోముల మాధవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ షిరిడి సాయి 20వ వార్షికోత్సవం వేడుకలు





**హాలియా అక్టోబర్ 30 (జనంసాక్షి)**
శ్రీ షిరిడి సాయి మందిరంలో 20వ వార్షిక మహోత్సవం వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అర్చకుడు మనోజ్ మనోజ్ పాండే ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఉదయం కాగడ హారతి గణపతి పూజ, కంకణా దారణ ఆలయ అర్చకుడు మనోజ్ పాండే మురళి అయ్యగారు రమణ శర్మ వెంకటాచార్యులు ఆధ్వర్యంలో 108 కలిశాలతో బాబాకు అభిషేకం బాబాను వివిధ రకాల పూలతో అలంకరణ కాగడా హారతి అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రఘురామిరెడ్డి ఎంపీడీవో సుజాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మాహా అన్నదాన కార్యక్రమం సాయంత్రం విష్ణు సహస్ర నామ సూత్ర పాపారాయణం, సాయంత్రం హాలియా పురవీధుల్లో మహిళా కోలాటాలతో శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ తే లపోలు శేఖర్ సక్కు నాయక్ శివకుమార్ భక్తులుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టపల్లి వాసులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, చీదళ్ళ లింగయ్య, వీరమళ్ళ కృష్ణయ్య, ఊర వేణు, కిరాణా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య, కొండూరు వెంకటేశ్వర్లు, మిట్టపల్లి శ్రీను, కొండూరు గణేష్, శ్రీకాంత్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలో బంద్ విజయవంతమైనట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో కళాశాలల బంద్ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు వేల కోట్లు ఉన్నాయని,విద్యార్థులకు బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టివేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల ఫీజులు చెల్లించలేక విద్యార్థులు చదువులు మానేసే దుస్థితి ఏర్పడిందన్నారు. వివిధ కోర్సులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్స్ కోసం కళాశాల యాజమాన్యంను అడిగితే ఫీజు రీయింబర్స్మెంట్ రాలేదని, ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని విద్యార్థులను యాజమాన్యాలు వారు అంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు శ్రవణ్, జిల్లా సహాయ కార్యదర్శి శివ, నాయకులు సాయి, ప్రవీణ్, భరత్, పారూక్, నాని, స్టాలిన్, వేణు, అభి, కార్తీక్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



## వర్షంకారణంగాపంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు 40వేలు పరిహారం అందించాలి : బిజెపి

**వేములపల్లి అక్టోబర్ 30 (జనంసాక్షి):**
మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో అకాలవర్షాల వల్ల నష్టపోయిన పంటపొలాలను గురువారంబీజేపీ వేములపల్లిమండలకమిటీఆధ్వర్యంలోపరిశీలించారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పెదమాం భరత్ మాట్లాడుతూ మొ%శీ%థా తుపాను కారణంగా మండలంలో అనేక గ్రామాలలో వానా కాలం సీజన్ లో రైతులు యూరియా కొరత అధిక వర్షాలు కూలీల కొరత వంటి అనేక సమస్యలతో ఆరుగాలం శ్రమించి రైతులు పంటపండిస్తేతుఫాను కారణంగా చేతికొచ్చిన పంట అధిక వర్షం గాలి దుమారం కారణంగా నీట మునిగిందన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికనవ్యవసాయ అధికారులు రెవిన్యూ సిబ్బందిని గ్రామాలకు పంపి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి ప్రతి ఎకరాకు 40 వేల రూపాయలపంటనష్టంఅందించా లని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంరాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే నేడు రైతులందరికీ పంట నష్టం పరిహారం అంది న్యాయం చేకూరి ఉండేదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పసల్ బీమాను అమలు చేయాల ని ఆయన డిమాండ్చేశారు. ఈకార్యక్రమంలోబిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్రనాయకులుజవ్వాజీసత్య నారాయణ, చల్లమల్ల సీతారాం రెడ్డి,పెదమాం వెంకన్న, మండల బిజెపి నాయకులు పెదమాం ప్రసాద్,చక్కని ఉపేందర్, మజ్జిగపు రాంరెడ్డి మాతంగి ప్రభాకర్ సోమయ్య అనిల్ మహేష్ సతీష్ ను రైతులు పండుగ అంజయ్య పండుగ లింగయ్య మహబూబ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం పిపిసి సెంటర్ ఏర్పాటు

**హుజూర్ నగర్, అక్టోబర్ 30 (జనంసాక్షి):**
ధాన్యం కొనుగోలు కేంద్రం పిపిసి సెంటర్ ను హుజూర్ నగర్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు దేశముఖ్ రాధిక అరుణ్ కుమార్, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు జక్కుల నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం 17 మించకుండా వడ్లను తూర్పార పట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం వారు ప్రకటించినటువంటి మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు దేశముఖ్ రాధిక అరుణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు ఎడిఎ, ఏఓ, ఎఈఓ, మార్కెట్ సెక్రటరీ , సంఘ డైరెక్టర్లు , కంచర్ల మధుసూదన్ రెడ్డి , దేవరం మల్లీశ్వరి, గోసుల శ్రీను , జక్కుల మల్లమ్మ, మీసాల శ్యాంసుందర్ , దుగ్గి బ్రహ్మం, భూక్య లచ్చిరాం నాయక్ , రాయల వెంకటేశ్వర్లు , జక్కుల మల్లయ్య , జక్కుల శంబయ్య, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిజేయు జిల్లా ఉపాధ్యక్షులు రహమాన్

**భువనగిరి,అక్టోబర్ 30 (జనంసాక్షి)**
భువనగిరి మండలానికి చెందిన ఆత్మీయ మిత్రుడు నల్ల మాస అశోక్ గౌడ్ వివాహ మహోత్సవ కార్యక్రమం భువనగిరి పట్టణ కేంద్రంలో వైయస్సార్ గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ రెహమాన్. వారితోపాటు కళ్యాణ్ , ఆకాష్ తేజ మహేందర్ కర్ణాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.





కొండమల్లేపల్లి ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన గ్రూప్ 1 అధికారిణి స్వర్ణలత గురువారం ఎమ్మెల్యే బాలు నాయుక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందించారు. అనంతరం ఎమ్మెల్యే నూతన ఎంపిడిఓ అధికారిణి స్వర్ణలతను అభినం దించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజలకు కావలసిన మౌలిక సమస్యలు పరిష్కరించాలని సూచించారు. **జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

పంగవానికుంట తండాలో..

## శిశు విక్రయాలు, భ్రూణ హత్యలు, బాల్య వివాహాలపై అవగాహన



**హాలియా, అక్టోబర్ 30 (జనంసాక్షి):**
హాలియా సెక్టార్ పరిధిలోని పంగవానికుంట తండాలో గురువారం ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో శిశు విక్రయాలు, భ్రూణ హత్యలు, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ సువర్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో శిశు విక్రయాలు, భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. గర్భం దాల్చిన ప్రతి మహిళ అంగన్వాడీ కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, వారు డెలివరీ కోసం ఎక్కడికి వెళ్తున్నారో అంగన్వాడీ టీచర్ ఫాలోఅప్ చేయాలని తెలిపారు. శిశు విక్రయాలు లేదా భ్రూణ హత్యలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కె. రమాదేవి, ఐసిపిఎస్ ప్రతినిధి మహేష్, స్కూల్ హెచ్ఎం సైదిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ రాజు, జిపిఓ పావని, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, సునీత, ఆశ వర్కర్ సైదమ్మ, గ్రామ పెద్దలు, గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

### తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

**మాజీ ఎంపిటిసి సాల్వేరు అశోక్**



**రామన్నపేట, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం కురిసిన అకాల వర్షాలతో వేలాది మంది రైతుల ధాన్యం తడిసి పాడవుతున్నదని మాజీ ఎంపిటిసి సాల్వేరు అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు తమ కష్టార్జిత పంటలను రక్షించుకునే స్థితిలో లేరని, వర్షంలో ధాన్యం నానిపోవడంతో తీవ్రమైన అయోమయం నెలకొన్నదని తెలిపారు. అదనంగా, ధాన్యం నిల్వ చేసేందుకు ప్రత్యేకమైన గోదాములు, తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.500 బోనస్ హామీని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం విజయవంతం

**దమ్మపేట అక్టోబర్ 30 (జనంసాక్షి):** దమ్మపేట మండలం,గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్,రీసెర్చ్ సెంటర్ చే ఏర్పాటు చేయగా ఉదయం 9 గంటల నుండి పరీక్షలు నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పురుషులు, మహిళలు, వృద్ధులు పొగాకు,మద్యం సేవించే వారు ఉచిత పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు ప్రజలకు క్యాన్సర్ ఎలా వస్తుంది,దాని మొదటి లక్షణాలు ఏమిటి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.



ఈ ఉచిత శిభిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వా రావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఆర్థిక సమస్యలు తొలగించడం కోసమే



ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ యాజమాన్యానికి వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ఖమ్మం, (జనంసాక్షి):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 42 డివిజన్లోని లబ్ధిదారులకు స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి గురువారం అందజేశారు. కార్పొరేటర్ నేరుగా చెక్కులను లబ్ధిదారుల ఇంటి ఇంటికి వెళ్ళి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీపీవో శైలజ, డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు సమద్, సాదిక్,గౌస్, షోకత్,అష్వాక్, నసీమ, పర్వీన్, సమీనా, తదితరులు పాల్గొన్నారు.



### బాలింతలు పోషకాహారంపై

## అవగాహన కలిగి ఉండాలి

### ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ

**వేములపల్లి అక్టోబర్ 30 (జనంసాక్షి):** బాలింతలుపోషకాహారంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ అన్నారు. వేములపల్లిమండలంఇటిక్యాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను గురువారం ఆమెసందర్శించినారు. ఈసందర్భంగా గర్భిణీ, బాలింతల కు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలను అక్రమం గా దత్తతఇవ్వకూడదని, అది చట్టారీత్యా నేరమని తమకు పిల్లలువద్దనుకున్న తల్లిదండ్రులు శిశుగృహకి అప్పగించాలని తల్లుల కు తెలియజేశారు . అక్రమంగా పిల్లలను దత్తత ఇచ్చినట్లయితే తల్లిదండ్రులకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అనంతరం గృహ సందర్శన చేసి రెండో కానుపు, మూడవ కాన్పు, లలో ఆడపిల్లలు కలిగిఉన్న గృహలకువెళ్లి అంగన్వాడి కేంద్రాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పరిమి రజిని ,అంగన్వాడీ టీచర్స్ సుభద్ర ,యాదమ్మ, ఆయా జలేంద్ర ,గర్భిణీలు,బాలింతలు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



### బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు

## ఉద్యమం కొనసాగుతుంది



**మధిర, అక్టోబర్ 30 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో 42% రిజర్వేషన్ సాధించేత వరకు ఉద్యమిస్తామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజ య నాయుడు స్పష్టం చేశారు. గురు వారం ఆయన ఖమ్మం జిల్లా మధిర సిపిఐ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవితో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న బీసీ ఉద్యమాన్ని అనగదొక్కేందుకు ప్రయత్నం చేస్తున్న బిజెపి నిజస్వరూపాన్ని బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ మైనారిటీలు గమనించాలని, ఇటీవల కొంతమంది కొన్ని పత్రికలు కొంతమంది ఉద్యమకారులు బిసిలకు ఎస్సీలు వ్యతిరేకంగా ఉన్నారని వ్యాఖ్యలు చేస్తున్నారని అది నిజం కాదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగతో పాటు అనేకమంది ఎస్సీ నాయకులు ప్రొఫెసర్ ఖాసీం డాక్టర్ విశారదన్ మహరాజ్ లాంటి అనేక మంది బీసీ ఉద్యమానికి ఇప్పటికే మద్దతు ప్రకటించి ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న అస్తిత్వ ఉద్యమాలను ప్రస్తుత తరుణంలో బీసీ ఉద్యమానికి బలహీనపరిచేందుకు బిజెపిలోని కొంతమంది కావాలనే ఇలాంటి కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని, ప్రజా ఉద్యమాలు ఏనాటికి అపజయం పాలు కావని అనేది చరిత్ర చెబుతున్న సత్యం అని ఆయన ఉద్ఘాటించారు. ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లతో పాటు చట్టసభలో 50% రిజర్వేషన్ సాధించేవరకు మడమ తిప్పని పోరాటం చేస్తామని, 56% గా ఉన్న బీసీలు ఐక్యమైతే గ్రామ పంచాయతీ వార్డు మొదలుకొని ప్రధాని వరకు అందరూ బీసీలు అవుతారని బీసీలకు రాజ్యాధికారం చేతికి వస్తే బీసీలకు కావలసిన అన్ని రకాల చట్టాలు అమలు చేసుకుంటారనే విషయాన్ని ప్రతి బీసీ వ్యక్తి గమనించాలని, 2028 లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి బీసీ కూడా బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి బీసీల సత్తా చాటాలని అందుకు క్షేత్రస్థాయిలో ఉద్యమాల నిర్మాణం చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయ పడ్డారు. ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చిలకరాజు శ్రీనుకొమర్రాజు వెంకట్ బత్తిని శ్రీనివాస గౌడ్ తదితరులు ఉన్నారు.

### యువత హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై

## అవగాహన కలిగి ఉండాలి

**డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ & కంట్రోల్ యూనిట్ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**భువనగిరి, అక్టోబర్ 30 (జనం సాక్షి)** యూత్ ఫెస్ట్ అంతర్జాతీయ యువజన దినోత్సవం లో భాగంగా డిఎం అండ్ హెచ్ ఓ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల నుండి వినాయక చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ మనోహర్ డిఎంహెచ్ఓ అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత హెచ్ఐవి/ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని. తగు జాగ్రత్తల ద్వారా వ్యాధి బారిన పడకుండా ఉండాలన్నారు. ఈ వ్యాధిని అరికట్టడం కొరకు ప్రతి సంవత్సరము DAPCU/TGSACS ఆధ్వర్యంలో పలు రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు అనంతరం ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీని డాక్టర్ సాయి శోభ ప్రోగ్రాం ఆఫీసర్ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీణ %ూాణు%, కే సంపత్ అయ్యా డి ఏపీసీయూ డిస్టిక్ సూపర్వైజర్,డీపీఎం ఓ మాధవి, స్కిడ్ స్వచ్ఛంద సంస్థ కే భాను కుమార్, YR G CARE LWS -DRP నరసింహ చారి, టీబీ డిపార్టుమెంటు , ఐసీటీసీ,పీపీ టీసీటీ కౌన్సిలర్ ముత్యాలు, సతీష్, చంద్రమౌళి, సైదులు, నరసింహ, మధు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## కస్తాలకు మాతృవియోగం

**ఖమ్మం, (జనంసాక్షి):** షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్, గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ మాతృమూర్తి స్వాతంత్ర సమరయోధురాలు కస్తాల రామ తులిశమ్మ (95) గురువారం వారి స్వగ్రామం కొండకోడిమ గ్రామంలో తుది శ్వాస విడిచారు. రామ తులిశమ్మ తన జీవితకాలం ఎంతోమంది పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ, వారి గ్రామంలో పేద విద్యార్థుల చదువులకు ఎంతో సహాయం చేసేవారు. వీరి మృతి పట్ల గ్రామ ప్రజలు, ఉద్యోగ యూనియన్ నాయకులు శ్రద్ధాంజలి ఘటిస్తూ, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దహన సంస్కారాలు శుక్రవారం ఉదయం 10:30 గంటలకు వారి స్వగ్రామం వైరా మండలం, కొండకోడిమ గ్రామంలో నిర్వహిస్తారు.



## పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

### తడిసిన ధాన్యాన్ని అన్‌కండిషనల్‌గా కొనుగోలు చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 30 (జనంసాక్షి):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల భూదాన్ పోచంపల్లి మండల రైతులు తీవ్ర నష్టం ఎదుర్కొన్నారు. వరి కోసి కుప్పలు నూర్చిన సమయంలో వర్షం కారణంగా పంటలు తడిసి నేలపాలయ్యాయి. రైతుల నష్టాన్ని గుర్తించి తగిన నష్టపరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని అన్‌కండిషనల్‌గా కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి ప్రభుత్వంను డిమాండ్ చేశారు.



# మొంథా తుఫానుతో పంటలు ఆగమాగం

**నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 40వేలు నష్టపరిహారం చెల్లించాలి**

**హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** మొంథా తుఫానుతో పంటలు ఆగమాగం అయి రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన ప్రతి ఎకరాకు 40వేల నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామ,పరిసర ప్రాంతాల్లో తుఫానుకు నీట మునిగిన,నేలమట్టమైన పంట పొలాలను రైతు సంఘం, ప్రజాసంఘాల బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నీట మునిగిన పొలాలను చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వానాకాలం నాట్లు వేసింది మొదలు నిన్న మొన్నటి వరకు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతాంగం అష్ట కష్టాలు పడి పంటలను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారన్నారు. తీరా 15, 20 రోజుల్లో పంటలు చేతికొస్తుందన్న దశలో తుఫానుతో రైతు ఆశలు నీరుగారిపోయాయన్నారు. ప్రభుత్వం ఎకరాకు 40 వేలు నష్టపరిహారం చెల్లించాలని, ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి, జిల్లాలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ఐకెపి కేంద్రాలలో తడిసి ముద్దవుతున్న ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట పొలాలను పరిశీలించిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర, రైతు సంఘం జిల్లా నాయకులు పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు పారుపల్లి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తంగెళ్ల గోపరాజు, రైతు సంఘం నాయకులు వెంగళరెడ్డి నారాయణరెడ్డి, కుక్కడపు వెంకటేశ్వర్లు, పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులు గుండెబోయిన రాజాలు, తోడేటి లింగరాజు, సామల పున్నారెడ్డి, శాఖమూరి కృష్ణమూర్తి, ఎరుకల చిరంజీవి, తోడేటి నాగరాజు, దగ్గుపాటి శీను తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధిత రైతులకు భరోసా ఇవ్వాలి

- నష్టంపై స్పందించని కేంద్ర, రాష్ట్రాలు
- రూ.50వేలు పరిహారం అందించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



**కారేపల్లి, అక్టోబర్ 30 (జనంసాక్షి):** మొంథా తుఫాన్ తో చేతికి వచ్చిన పంట తుడిచిపెట్టకపోయిందని, తుఫాన్ బాధిత రైతులకు కేంద్ర, రాష్ట్రాలు భరోసా కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో పంటలను జాన్‌వెస్లీ నాయకత్వంలో సీపీఐ(ఎం) బృందం పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ తెలంగాణలో 10 జిల్లాల్లో తుఫాన్‌తో పంటలు తీవ్ర నష్టపోయాయన్నారు. తుఫాన్‌తో వీచిన గాలులు, వర్షానికి పంట పోలాలు నీటిలో మునగటం, నేలవారటం జరిగిందన్నారు. రాష్ట్రంలో తీతకు వచ్చిన పత్తి పంట చేనులోనే వర్షానికి తడిసి ముద్దైందన్నారు. రాష్ట్రంలో 30 వేల ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లిందన్నారు. తుఫాన్‌తో రైతులు అతులాకుతలం అవుతున్న కేంద్ర,రాష్ట్ర పాలకులు నేటికి స్పందించక పోవటంతో విచారకరమన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పంట నష్టంపై విచారించి కేంద్రానికి నివేధిక పంపాలన్నారు. కేంద్రం ప్రభుత్వం రైతుల విషయంలో తాత్సర్యం చేయకుండా వెంటనే ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇచ్చేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి తడిసి పంటలను మార్కెట్ రేటు ప్రకారం కొనుగోలు చేసి రైతు మనోధైర్యం చెడకుండా చూడాలన్నారు. తుఫాన్ నష్టంపై సరిగా స్పందించకుంటే బాధితులతోపాటు , రైతులను సమీకరించి అందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్, రమావత్ శ్రీరాంనాయక్, స్కైలాబ్‌బాబు, ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు రమణ, నవీన్‌రెడ్డి, కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కరకపల్లి రాయమల్లు, రావూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు :అయోధ్య శర్మ



**చింతపల్లి, అక్టోబర్ 30(జనంసాక్షి)** చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు 20,000 15,000 చొప్పున నగదు బహుమతిని గురువారం పాఠశాలలో జరిగిన సమావేశంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్యుని అయోధ్య శర్మ మాట్లాడుతూ చదువు పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులను చదివించడమే తన లక్ష్యమన్నారు. పాఠశాలలో స్టేజి నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రమావత్ లక్ష్మి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకారం అందించిన శర్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ నట్వ గిరిధర్, మాజీ ఎంపీటీసీ ఎల్లంకి అశోక్, సైకాలజిస్ట్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు జగ్రామ్, అనంతరెడ్డి , కిషన్లాల్ అచ్చాలి, సుందరయ్య శ్రీధర్ రావు , ఏడుకొండలు, వినోదు, వెంకటయ్య , ఉషారాణి ,సంధ్య, వనజ, కిరణ్ కుమార్ ,ఆంజనేయులు , రవి, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# ముంథా తుఫాన్ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**



**మాడ్గులపల్లి అక్టోబర్ 30 (జనంసాక్షి):** మంత్రులు,ప్రజాప్రతినిధులు,అధికారయంత్రాంగం,క్షేత్రస్థాయి లో పర్యటించి ముంథా తుఫాన్ ప్రభా వంతో కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన పంటను అంచనా వేసి ఎకరానికి 30వేలరూపాయలు నష్టపరిహారం వెంటనే ప్రకటించాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిప్రభుత్వా న్ని కోరారు. గురువారం మాడ్గులపల్లి మండలం లోని పలుగ్రామాలలో రైతులతో కలిసి ముంథా తుఫాన్.కారణంగానష్టపోయినవరిపంటపొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ ముంథా తుఫాన్ ప్రభావంతో ఏడవ తేరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలోని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు నీట మునగడంతో దిక్కుతోచని స్థితిలో ఉండగా అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు మాత్రం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉండడం రైతులపై అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులకు ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పంట నష్ట వంచన వేసి రైతులను ఆదుకోవాలని, దాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు జూకూరు నాగయ్య, పతాను శ్రీను, సిపిఎం కుక్కడం గ్రామ శాఖ కార్యదర్శి మునగాల నారాయణరెడ్డి , సభ్యులు పండగ నాగయ్య, సీతారాం రెడ్డి ,రైతులు అలుగుబెల్లి గోవర్ధన్ రెడ్డి, షేక్ జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# పీజీ సీట్ల కేటాయింపులో అన్యాయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్ళాలి



**వేమనపల్లి అక్టోబర్ 30 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర విద్యార్దులకు పీజీ సీట్ల కేటాయిం పులో జరుగుతున్న అన్యాయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, కోదాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ జటోత్ దశరథ్ రాథోడ్ లు తెలంగాణా రాష్ట్ర శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ కు కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని శాసనమండలి సభ్యుడునివాసంలో ఎమ్మెల్సీ కేతవాత్ శంకర్ నాయక్ ను శాలువా కప్పి సన్మానించారు . అనంతరం పీజీ సీట్ల కేటాయింపులో జరుగుతున్న అన్యాయం విషయమై ఎమ్మెల్సీ కి నతిపత్రంసమర్పించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక కల్పించబడిన ఉమ్మడి హక్కుల ద్వారా ఎంబీబీఎస్ కోర్సులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తి చేస్తే ఇపుడూ వాళ్ళను నాన్ లోకల్ అని పీజీ సీట్ల కేటాయించక పోవడం అన్యాయమని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో వేలాది మంది విద్యార్థులు ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీ సీట్ల రాక నష్టపోతున్నారని,ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈనెల 16వరకు పీజీ సీట్ల కేటాయింపు కోసం ఆన్లైన్ చేసే అవకాశం ఉన్నదని ఇప్పటికే ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి,అధికారుల దృష్టికి తీసుకు వెళ్లామని త్వరగా సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్,బీమ్లు నాయక్,శ్రీను నాయక్,బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కుటుంబానికి యూనియన్ బియ్యం వితరణ



కారేపల్లి, అక్టోబర్ 30(జనంసాక్షి) : కారేపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మసీద్ బజార్ హమాలీ కసగాని రామారావు కుటుంబానికి హమాలీ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) గురువారం బియ్యం వితరణ చేసింది. హమాలి కసగాని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసిన కారేపల్లి స్టేషన్ బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామారావు కుటుంబసభ్యులను పరామర్శిం 50 కేజీల బియ్యంను అందజేశారు. హమాలీల హక్కుల్లో పోరాటంలో ముందుండే రామారావు మృతి చెందటం విచారకమని హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆరెల్లి శ్రీరాములు అన్నారు. హమాలీలకు సంక్షేమానికి సమగ్రచట్టం కావాలని సీఐటీయు పోరాటాలు చేస్తుందని దాని ద్వారా హమాలీ కుటుంబాలకు రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయుడు, తిరపయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య



కారేపల్లి, అక్టోబర్30(జనంసాక్షి) : కుటుంబ తగాదాల నేపధ్యంలో బుధవారం పురుగుమందు త్రాగిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం పేరుపల్లిలో చోటుచేసుకుంది. పేరుపల్లికి చెందిన ఘనపారపు కోటేశ్వరరావు(40) బుధవారం ఖమ్మం వెళ్లాడు. అక్కడ కుటుంబ తగాదాల విషయమై మనస్థాపానికి గురైన కోటేశ్వరరావు పురుగుమందు త్రాగి విషయం కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు అక్కడి వారిని అప్రమత్తం చేయగా వారు కోటేశ్వరరావు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈవిషయమై ఖమ్మం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### చిరుమర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్ పి శరత్ చంద్ర పవార్





మాడ్గులపల్లి అక్టోబర్ 30 (జనంసాక్షి): వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధరను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను పాటించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారంమాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శేఖర్ రెడ్డి లతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ 17శాతం తేమశాతం ఉన్నటువంటి ధాన్యాన్ని వెనువెంటనే కాంటాలు నిర్వహించి సత్వరమే సంబంధిత మిల్లులకు ఎగుమతి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకతను పాటించి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం, ఐకెపి డిస్ట్రిక్ ప్రాజెక్ట్ మేనేజర్ సోమయ్య , మండల తహశీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ వంశీధర్ ఏపిఎం మధుసూదన్, చిరుమర్తి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పార్వతి, నాతోపాటు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**ఆగామోత్కూర్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డిఆర్ డి ఓ శేఖర్ రెడ్డి**

17 తేమశాతం ఉన్నధాన్యాన్ని సత్వరమే కాంటా వేసి కేటాయించిన మిల్లులకు వెంటనే ఎగుమతి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి వై శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామం ఐ కెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న రైతుల ధాన్యాన్నిపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలి ముఠా సభ్యులు ఐకెపి సెంటర్ లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాల న్నారు . హమాలీలకు క్వింటాలుకు రేటు 45 రూపాయలు మాత్రమే ఇవ్వాలని నిర్వాహకులను కోరారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొను గోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మధుసూదన్, బుక్ కీపర్ రేణుక , గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు అనిత జానకమ్మ ,పద్మ, మల్లమ్మ, ట్యాబ్ ఆపరేటర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమనాయకులకు పురిగడ్డ

**ఉసిరికాయలపల్లి భూపోరాటాలకు ఉద్యమగడ్డ**

**ఆదర్శవంతురాలు జమిలి**

**జమిలి సంస్మరణ సభలో తమ్మినేని, జాన్‌వెస్లీ**





కారేపల్లి, అక్టోబర్30(జనంసాక్షి) : ఉద్యమ నాయకులను అందించిన పురిగడ్డ, భూపోరాటాల ఉద్యమగడ్డ ఉసిరికాయలపల్లిఅని సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇటీవల మృతి చెందిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాతృమూర్తి జమిలి సంస్మరణ సభ గురువారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి లో మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షత జరిగింది. జరిగింది. ఈసభలో తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీలు పాల్గని జమిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి ప్రాంతంలో సీపీఐ(ఎం) నెరిపిన భూ పోరాటం ద్వారా భూస్వామి పర్సా కృష్ణారావు కు చెందిన 6 వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఉందన్నారు. తర్వాత పోరాటాల పరిణామంలో భూస్వాములే దిగివచ్చి ఉదార స్వభావం చూపారన్నారు. ఎంతో చరిత్ర ఉన్న ఉసిరికాయలపల్లి నుండి మూడ్ శోభన్ లాంటి నాయకత్వం వచ్చిందన్నారు. నిరుపేద కుటుంబమైనా తమ కుమారులు ఉన్నతంగా ఎదగాలని సమాజానికి సేవ చేయాలని జమిలి తపించడం గొప్ప విషయమన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ మూడు శోభన్ లాంటి పోరాట వీరుడికి జన్మనిచ్చిన తల్లి మూడు జమ్లి అని, ఆమె స్పూర్తితో ప్రజా ఉద్యమాలలోకి తమ వారసులను పంపించాలని కోరారు. అంతకుముందు జమిలి కుటుంబ సభ్యులు మూడ్ శోభన్, మోహన్, రవి, కుమార్తె లలిత, అల్లు బాలును సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఎండి అబ్బాస్, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరావు, మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్ర ప్రసాద్, స్కైలాబ్ బాబు, శ్రీరాం నాయక్, అన్నవరపు కనకయ్య, మాచర్ల భారతి, బండి రమేష్, ఎస్టీఎఫ్ జాతీయ కన్వీనర్ చావా రవి, పిట్టల రవి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం ,బంతు రాంబాబు, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావు, రేపాకుల శ్రీనివాస్, కొలగాని బ్రహ్మచారి, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు, మెరుగు రమణ, ఎస్ఏ నబి, నవీన్ రెడ్డి, బషీర్, భూక్య రమేష్, మండల కార్యదర్శి కె.నరేంద్ర, వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ డి. వెంకటేశ్వర్లు, కోటమైసమ్మ దేవస్థానం చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు తేజ్యానాయక్, కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు దేవ్లా నాయక్, టీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టీడీపీ మండల అధ్యక్షులు పోలూరి రామారావు, నాయకులు కేసగాని రామ్మూర్తి, కెలోత్ రవి, ఆర్.మంగయ్య, కేసగాని ఉపేందర్, చందర్, సైదులు, కరపల్లి రాయమల్లు, ముక్కా సీతారాములు, కిరణ్, క్రిష్ణ, రమేష్, సురేష్, గోపాల్, అబ్బాస్ తదితరులు పాల్గని నివాళులు అర్పించారు.





# కొత్త పీఆర్సీ ప్రకటించాలి

### పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

### యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి

కారేపల్లి, అక్టోబర్ 30 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలపై వేసిన పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి, అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించిన చావ రవి ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం లను వెంటనే ప్రకటించాలని, దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులైన జీపీఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, టీఎస్జీఎల్ఐ, సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పర్యవేక్షణాధికారి పోస్టులైన డీఈవో, డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ పోస్టులను పదోన్నతి ద్వారా భర్తీ చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, సింగరేణి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేవీ.కఅప్పారావు, బానోత్ మంగీలాల్, మండల కార్యదర్శి ఏటుకూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలతో జీవితం నాశనం చేసుకోకండి

## అవగాహన కల్పిస్తున్న టేకులపల్లి పోలీసులు

**టేకులపల్లి,అక్టోబర్ 30(జనంసాక్షి):**
మాదక ద్రవ్యాలైన గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, యువత చెడు అలవాట్లకు లోనై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దానికి ప్రతిఫలంగా తల్లిదండ్రులు ఎంతో మనోవేదన గురవుతున్నారని, యువత మంచి ఆలోచనలతో భవిష్యత్తును ముందుకు తీసుకువెళ్లాలని టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని టేకులపల్లి బోడు క్రాస్ రోడ్ సెంటర్ నందు పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్ లకు, యువతకు, ప్రజలకు డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కల్పించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం %-% డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా బోడు క్రాస్ రోడ్ నందు గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజలకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల ను సేవిస్తే శారీరకంగా, మానసికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాల ద్వారా పడే శిక్షలను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు,100 నంబర్‌కు డయల్ చేసి తెలపాలని కోరారు. జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజ లంతా సహకరించా లని కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి పోలీస్ సిబ్బంది, స్థానిక వ్యాపారస్తులు, యువత పాల్గొన్నారు.



# ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేసి, రైతులకు నష్టపరిహారం అందించాలి

## బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి..

**నేరేడుచర్ల (జనంసాక్షి ):**
రైతుల కష్టం వృధా కాకుండా ఉండేందుకు ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేసి, నష్టపరిహారం అందించాలని, భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి కోరారు. మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల ఫలితంగా నేరేడుచర్ల పట్టణ, మండల పరిసర ప్రాంతాల్లో వర్షాలకు నేలకొరిగిన పంట పొలాల. రైతులతో మాట్లాడి పంటల నష్టంపై వివరాలు సేకరించారు.వర్షాల తీవ్రతతో పంట పొలాలు నీటమునిగిన పరిస్థితి, నేల ఒరిగిపోవడం వంటి సమస్యలను ఆమె దగ్గరగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం తక్షణం పరిగణనలోకి తీసుకుని సహాయక చర్యలు ప్రారంభించాలని తుపాన్ వలన పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20,000/- నష్ట పరిహారం చెల్లించాలి,2 వ విడత రైతు భరోసా నిధులు ఎకరాకు 7500/- చొప్పున వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న కిసాన్ పసల్ భీమా యోజనను రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, బీజేపీ నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, కాంపెల్లి నారాయణరెడ్డి, పవన్, భైరరెడ్డి శ్రీనివాసరెడ్డి, విమల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు పోస్టింగ్ ఇచ్చారు

- ○ అన్ని అర్హతలు ఉన్న స్థానికులకు పోస్టింగ్ ఇవ్వలేదు
- ○నోటిఫికేషన్ రద్దు చేసి అర్హులను నియమించాలి
- ○స్టేషన్ తడికలపూడి పాఠశాలలో బాధితుల ఆందోళన





**టేకులపల్లి, అక్టోబర్ 30(జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ స్కూళ్లలో టీచర్, ఆయా పోస్టుల నియామకాల్లో అనర్హులకు పోస్టింగ్‌లు ఇచ్చారని, అన్ని అర్హతలు ఉన్న స్థానిక పంచాయతీ వారికి పోస్టింగ్ ఇవ్వకుండా, ఇతర పంచాయతీలకు చెందిన వారికి పోస్టింగులు ఇచ్చారని ఆరోపిస్తూ పాఠశాలకు ఎదురుంగా బాధితులు ధర్నాకు దిగారు.నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేసి అర్హులను నియమించాలని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తావుర్యాతండా పంచాయతీ స్టేషన్ తడికలపూడి ప్రాథమిక పాఠశాల వద్ద పలువురు బాధితులు సుమారు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. స్టేషన్ తడికలపూడి ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్, ఆయా ఇద్దరు గురువారం విధుల్లో చేరేందుకు రావడంతో వివాదం మొదలైంది. ఈ పంచాయతీకి చెందిన తమకు అన్ని అర్హతలున్నా నిబంధనలకు విరుద్ధంగా ఇతర పంచాయతీల నుంచి టీచర్, ఆయాలను నియమించారని బాధిత అభ్యర్థులు బానోత్ మంజుల, బొర్ర స్వరూపరాణి ఆరోపించారు. స్థానికంగా అన్ని అర్హతలు కలిగి ఉన్న తమను నియమించకుండా, ఇతర పంచాయతీ వారిని నియమించడం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. జరిగిన నియామకాలపై ఎంఈఓ జగన్‌ను వివరణ కోరగా నియమ నిబంధనలు ప్రకారమే నియామకాలు చేపట్టడం జరిగిందని, దరఖాస్తులను అమ్మ ఆదర్శ కమిటీలు సూచించిన పేర్లను కలెక్టర్ కి పంపించడం జరిగింది అని తెలిపారు.వారు ఎంపిక చేసి వివరాలు పంపిస్తే, కలెక్టరు నివేదిస్తామని పేర్కొన్నారు. కాగా పైలట్ ప్రాజెక్టు జిల్లాలో 21 ప్రీ ప్రైమరీ స్కూళ్లను ప్రారంభించనున్నారు. వీటిల్లో స్టేషన్ తడికలపూడి ప్రాథమిక పాఠశాల కూడా ఉందన్నారు.

# ఎంత సేవ చేసినా కన్న ఊరి ఋణం తీర్చుకోలేను

## ఎన్ఆర్ఐ దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి

## మునిపంపులలో ముగిసిన ఉచిత కంటి పొర చికిత్స శిభిరం

## సద్వినియోగం చేసుకున్న మండల ప్రాంత ప్రజలు

## 122మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

## 2119 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణి







**రామన్నపేట, అక్టోబర్ 30 (జనంసాక్షి):**
ఎంత సేవ చేసిన జన్మనిచ్చిన ఋణం తీర్చుకోలేమని మునిపంపుల ఉచిత కంటి పొర చికిత్స శిభిరం నిర్వాహకులు దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి (ఎన్ఆర్ఐ) అన్నారు. మునిపంపుల గ్రామంలో మాజీ సర్పంచ్ దేవిరెడ్డి రాంరెడ్డి జ్ఞాపకార్థం భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో శంకర నేత్రలయ చెన్నై డాక్టర్లతో 22వ తేదీ నుండి ప్రారంభమైన ఉచిత కంటిపొర చికిత్స శిభిరం గురువారం ముగిసింది.శిభిరం ముగింపు సందర్భంగా ఆపరేషన్ చేసుకున్న వారితో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో శిభిరం నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి పొర చికిత్స శిబిరంలో మొత్తం 2560 మంది ఓపీ నమోదు చేసుకోగా 2119 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణి , 122మందికి కంటి ఆపరేషన్ చేశామని, 211మందిని చెన్నై లో శంకర నెత్రాలాయకు ఎంపిక చేసినట్లు తెలిపారు. కన్న ఊరు ఋణం తీర్చుకోవడం కోసమే ఈ మహోత్తర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఊరి కోసం ఇంకా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజలకు, నిరాటకంగా పని చేసిన వాలంటీర్లు,వివిధ యువజన సంఘాలు, అఖిల పక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు.

**పది రోజుల పాటు సేవలందించిన వాలంటీర్లు**

దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటిపొరా చికిత్స శిభిరంలో గ్రామంలోని యువత భగత్ సింగ్ విజ్ఞానకేంద్రం మరియు భీమ్ ఫాలోవర్స్ వారు 50 మంది స్వచ్ఛందంగా పది రోజులపాటు గ్రామ గ్రామన తిరిగి ప్రచారం నిర్వహించి 20 గ్రామాల నుండి వచ్చిన వారికి పరీక్షలు చేయించి ఉచిత కంటి అద్దాలు పంపిని చేసి భోజనాలు, వసతులు ఏర్పాటు చేశారు.కో - ఆర్డినేటర్ తొలుపునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, దేవిరెడ్డి పద్మ, సమన్వయ కర్తలు బొడ్డుపల్లి వెంకటేశం, గాదె శోభారాణి,శంకర నేత్రలయ కోఆర్డినేటర్ భాను ప్రకాష్,అఖిల పక్ష నాయకులు మన్నెం పద్మారెడ్డి, తాళ్లపల్లి జితేందర్, కట్ట యాదయ్య,గంటెపాక శివ కుమార్,ఉయ్యాల నర్సింహా,ఉడుతల శ్రీనివాస్,తొలుపునూరి శ్రీనివాస్, గాదె కృష్ణ,బూడిద బిక్షం,చింత గిరి బాబు, తుర్కపల్లి నరేష్, యాదాసు అరుణ్,అజయ్,బత్తిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుకు గురైన చింతల్ తండా,పెద్ద గుమ్మడం రహదారి

**పి.ఏ.పల్లి,అక్టోబర్ 30 (జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలంలోని చింతల్ తండా నుండి పెద్దగుమ్మడం పోయే రహదారి మోంథా తుఫాన్ భారీ వర్షానికి రోడ్డు కోతకు గురైంది. వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇరిగి గణేష్ గ్రామస్థులతో కలిసి రోడ్డును పరిశీలించారు. అనంతరం మరమ్మత్తుకు గురైన రోడ్డుకు గ్రామస్తులతో కలిసి తాత్కాలిక మరమ్మత్తులు చేశారు.



# మున్నేరు బాధితుల కంటే పార్టీ భవనాలకే ప్రాధాన్యమా?

- మున్నేరు వరద ప్రభావితుల గోడును వినండి
- తుఫాన్‌తో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోండి
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం, అక్టోబర్ 30, (జనం సాక్షి) :** మున్నేరు తీరాన నివసించే పేద ప్రజల గుడిసెలు వరద నీటిలో మునుగుతుంటే, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా, అధికార పార్టీ మంత్రులు మాత్రం తమ పార్టీ కార్యాలయాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములను ఆగమేఘాలమీద కేటాయించుకోవడం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. గురువారం నాడు ఖమ్మం నగరంలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా, మీ పార్టీ కార్యాలయాలకు ఇండ్ల స్థలాలు కాదు... ముందుగా మున్నేరు నిర్వాసితులకు స్థలాలు ఇవ్వండి" అంటూ ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

మున్నేరు వరదలతో ప్రజలు ప్రతి ఏటా తమ ఆస్తులను కోల్పోతున్నా, ప్రభుత్వాలు వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో మంత్రులు తమ పార్టీ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూములు తీసుకుంటున్నారని, కానీ ఈ నిర్వాసిత ప్రజలకు ఒక్క ఇల్లు స్థలం కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

**రిటైనింగ్ వాల్ పనుల జాప్యంపై ప్రశ్న**

మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పేరుతో రూ. 150 కోట్ల ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, అది నేటికీ పూర్తి కాలేదని బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 650 కోట్ల నుండి రూ. 1200 కోట్లకు పెంచడాన్ని ఆయన ప్రశ్నించారు. కేవలం వ్యయాన్ని పెంచుకోవడమే తప్ప, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన విమర్శించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం పేదలను వారి స్థలాల నుండి తరిమివేసి, నేటివరకు వారికి పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకపోవడం ప్రభుత్వ దుర్వ్యవస్థకు నిదర్శనమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే వరదలతో ఆస్తులు కోల్పోయిన ప్రజలకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వందలాది కుటుంబాలు ముంపు ప్రాంతంలో భీతితో జీవనం సాగిస్తున్నారని, వారి కన్నీళ్లను ప్రభుత్వం తుడవకపోతే ప్రజల తీర్పు తప్పదని ఆయన హెచ్చరించారు.

**రైతులకు తక్షణ పరిహారం ఇవ్వాలి**

మున్నేరు బాధితుల సమస్యలతో పాటు, ఇటీవల సంభవించిన ముంథా తుఫాన్ (తుఫాను) వల్ల జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించి, పంట రుణాలను మాఫీ చేయాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతుల నష్టం కేవలం ఆర్థికంగానే కాకుండా, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే స్థాయిలో ఉందని, వారిని ఆదుకోవడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంలో, పునరావాస కేంద్రాల ఏర్పాటు, ఆహారం, వైద్య సేవల విషయంలో అధికారులు సమర్థవంతంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. అయితే, ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన నిర్ణయాలు లేకపోవడం వల్లనే బాధితుల భవిష్యత్తు ఇంకా అంధకారంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో బిజెపి నాయకులు అల్లిక అంజయ్య, దారా మల్లేశ్వరి, వీరవెల్లి రాజేష్, జ్వాల నరసింహారావు, కొంతం లక్ష్మీనారాయణ, ఆర్ వి ఎస్ యాదవ్, రుద్ర గాని మాధవ్, రీగన్ ప్రతాప్, దాసు, వల్లెపు రాము,వేముల వెంకటేష్ , శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు రియంబర్మెంట్స్

## బకాయిలు చెల్లించాలంటూ విద్యార్థుల ఆందోళన

**కల్లూరు అక్టోబర్ 30 (జనంసాక్షి)**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సంబంధించి ఫీజు రియంబర్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కల్లూరు లోని నేషనల్ హైవే ప్రధాన రహదారిపై ప్రైవేట్ కళాశాల విద్యార్థులు బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తెల్లూరి భాను శ్రీకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్ లను గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్లో పెట్టి ఒకపక్క విద్యార్థులను మరోపక్క విద్యా సంస్థలను ఇబ్బందులకు గురి చేస్తున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ కాలేజీలలో రియంబర్మెంట్ ని విడుదల చేయాలని ప్రభుత్వ కాలేజీలో మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు. విద్యార్థుల డిమాండ్లు పరిష్కరించక పోతే రానున్న కాలంలో ప్రజా సంఘాలతో తల్లిదండ్రులతో కలిసి ఉద్యమాలు ఉదృతం చేస్తామన్నారు. ఫీజు రియంబర్మెంట్స్ కోసం ఆందోళన చేపట్టిన ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేయటాన్ని ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైవే ప్రధాన రహదారిపై విద్యార్థులు ఆందోళన చేపట్టిన సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలం చేరుకొని విద్యార్థులతో మాట్లాడి ఆందోళన విరమింపజేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం కమిటీ సభ్యులు వరుణ్ సందేశ్ అమన్ శ్రీనివాస్ గీతిక భూమిక మనీషా తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో దోబీల బిల్లులను

## తక్షణమే చెల్లించాలి

**- వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపిరజక**

**హుజూర్ నగర్, అక్టోబర్ 30 (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ గురుకుల సంక్షేమ హాస్టళ్లలో పనిచేసే దోబీల సంవత్సర పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే రిలీజ్ చేయాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ లో జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ గతంలో మైనారిటీ గురుకుల సంక్షేమ హాస్టళ్లలో పనిచేసే రజక వృత్తిదారులు ఆందోళన చేపట్టిన ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. సంవత్సరం నుంచి ఉతికిన బట్టల బిల్లులు రాక రజక వృత్తిదారులు ఆర్థిక ఇబ్బందులతో ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే 204 మైనారిటీ గురుకుల సంక్షేమ హాస్టళ్లకు 2 కోట్ల రూపాయల పాత బకాయిలు విడుదల చేసి వృత్తిదారులను ఆదుకోవాలని మైనారిటీ గురుకుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని, గోపి రజక కోరారు. ఈ సమావేశంలో జిల్లా యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమ్రాజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఇళ్ల స్థలాల కోసం సిపిఐ( ఎం) ఆధ్వర్యంలో

## కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



**కల్లూరు అక్టోబర్ 30(జనం సాక్షి)**

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన పేదలు సిపిఐ( ఎం) ఆధ్వర్యంలో గురువారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో సిపిఐ( ఎం ) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఐ( ఎం ) జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడారు. కాకర్లపల్లి గ్రామ సమీపంలో నిరుపయోగంగా ఉన్న పాత ఎన్టీఆర్ కాలువను సింగరేణి మట్టితో పూడ్చించి పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలన్నారు. గ్రామంలో ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఐ (ఎం) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేక పర్యాయాలు వినతి పత్రాలు ఇచ్చిన నేటికి సమస్యను పరిష్కరించలేదన్నారు. బోడు కాలనీలో సి.సి రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న కోనేరు ( నీటి కుంట )ను ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పలు సమస్యలు పరిష్కారం కోసం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సిపిఎం మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావ్, ఐద్వా డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, పార్టీ మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనందన్ రావు, కువారపు లక్ష్మణరావు, కాపూరి వెంకటేశ్వరరావు, బెజవాడ లక్ష్మీనారాయణ, కిష్ట లక్ష్మి , రజియా, యాకుబ్ పాషా, వారాల కుమారి, కొనపాకుల కొనపాకుల రాజు, బొమ్మన బోయిన భాగ్యలక్ష్మి, ఎర్ర గొర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమం



**దమ్మపేట అక్టోబర్ 30 (జనం సాక్షి):**

దమ్మపేట మండలం నాగుపల్లి హైస్కూల్ నందు విద్యార్థులకు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమం దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంజాయి వంటి మత్తు పదార్థాలు వల్ల కలిగే నష్టాలు వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు పట్ల ఆసక్తిని కనపరచాలని, మత్తు పదార్థాల పట్ల బానిసలు కాకూడదని ప్రతి ఒక్క విద్యార్థి విద్యపై శ్రద్ధ చూపి ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులంలో 5 నుండి 8వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

బూర్గంపహాడ్ అక్టోబర్ 30 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం లోని తెలంగాణ ప్రభుత్వ గురుకుల బాలికల (టి జి ఆర్ ఎస్) పాఠశాలలో 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు మిగిలిన ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ 6. హరిత గురువారం ఒక ప్రకటలో తెలిపారు. అర్హులైన విద్యార్థినులు నవంబర్ నెల 10వ తేదీ లోగా "పాఠశాలలో దరఖాస్తు చేసుకోగలరని పేర్కొన్నారు.